క్లుప్తంగా

హైస్కూల్‌కు మినరల్ వాటర్ ప్లాంట్ బహూకరణ


వాటర్ ప్లాంట్ అందిస్తున్న గ్రానైట్ మిడ్వెస్ట్ కంపెనీ యజమానులు

కొత్తపట్నం: మండలంలోని అల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఆంధ్రప్రదేశ్ గ్రానైట్ మిడ్వెస్ట్, ఏపీ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి సౌజన్యంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను సీఎస్ఆర్ ఫండ్స్ సహకారంతో బుధవారం ఉచితంగా బహూకరించారు. వాటర్ ప్లాంట్‌ను ఏపీఎండీసీ జీఎం సతాని ఏలు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో అంబటి శ్రీనివాసులు, గ్రామ ప్రజలు గేనం సుబ్బారావు, దాసరి పోలయ్య, ఎస్ఎంసీ చైర్మన్ మెడబలిమి నాగరాజు, గోళ్లమూడి సుబ్బారెడ్డి, జెట్టి సాయి కుమార్‌రెడ్డి, సీహెచ్ఎం సుబ్బారావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

స్వీపర్లకు దుస్తుల పంపిణీ

సంతనూతలపాడు: సంతనూతలపాడు ఒకటో సచివాలయంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పరిధిలోని పనిచేస్తున్న 30 మంది స్వీపర్లకు దుస్తులు, సబ్బులు, కొబ్బరినూనె బాటిళ్లను స్థానిక సర్పంచ్ దర్శి నాగమణి, పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్‌కుమార్ పంపిణీ చేశారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ వై.మణి, సచివాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

పదిలో మెరిసిన విద్యార్థులు

- ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంచి మార్కులు
- సంతనూతలపాడు మండలంలో 87.89 శాతం ఉత్తీర్ణత


కొత్తపట్నం హైస్కూల్లో విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం శ్రీదేవి


చీమకుర్తి జెడ్పీ బాలికల పాఠశాల విద్యార్థినికి స్వీట్ తినిపిస్తున్న టీచర్లు

సంతనూతలపాడు: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అధిక సంఖ్యలో విద్యార్థులు మంచి మార్కులు సాధించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అభినందనలు అందుకున్నారు. సంతనూతలపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 87.89 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ డి.వెంకారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని సంతనూతలపాడు ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థి వంకాయలపాటి భార్గవతేజ 585 మార్కులు సాధించాడు. అదే పాఠశాలకు చెందిన వల్లపునేని వెంకట శివ 584, కార్తీక్ 581, డి.గురవయ్య 581 మార్కులు సాధించారు. ఏపీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు 98.5 శాతం ఉత్తీర్ణత సాధించారు. 67 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా, 66 మంది పాసయ్యారు. మంగమూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థి దాసరి సాత్విక్ 582 మార్కులు సాధించాడు. మంగమూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 87 శాతం ఉత్తీర్ణత సాధించారు. 30 మంది పరీక్షలకు హాజరవగా, 26 మంది పాసయ్యారు. రుద్రవరం జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 91.3 శాతం ఉత్తీర్ణత సాధించారు. 23 మంది పరీక్షలకు హాజరవగా 21 మంది పాసయ్యారు. సంతనూతలపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 97 మంది పరీక్షలకు హాజరవగా, 80 మంది పాసై 82 శాతం ఉత్తీర్ణత సాధించారు. పేర్నమిట్ట జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 47 మందికిగానూ 38 పాసై 81 శాతం ఉత్తీర్ణత సాధించారు. మైనంపాడు జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు 81 శాతం ఉత్తీర్ణత, మద్దులూరు జెడ్పీ హైస్కూల్ 81 శాతం, కొనగానివారిపాలెం జెడ్పీ హైస్కూల్ 93.75 శాతం, చిలకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 97 శాతం, ఎనికపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.

సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ...

సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలోని బీవీ సుబ్బయ్య హైస్కూల్ విద్యార్థులు టి.అనిల్‌కుమార్, కే బ్రహ్మచరణ్ 586 మార్కులు, ఏ బ్రహ్మరెడ్డి 583, ఇ.పూర్ణవంశీ 582 మార్కులు సాధించినట్లు పాఠశాల సెక్రటరీ, కరస్పాండెంట్ బొడ్డు కోటిలింగం, హెచ్ఎం వై.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. తమ విద్యార్థులు 63 మంది 500కుపైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. వారందరినీ అభినందించారు.

చీమకుర్తి మండలంలో 75 శాతం ఉత్తీర్ణత...

చీమకుర్తి: చీమకుర్తి మండలంలో 75 శాతం ఉత్తీర్ణతను పదో తరగతి విద్యార్థులు సాధించినట్లు ఎంఈఓ-1, 2 డీవీఎల్ నరసింహారావు, కే శివాజీ తెలిపారు. చీమకుర్తి గురుకుల బాలికల పాఠశాలకు చెందిన 83 మంది విద్యార్థినులకుగానూ 82 మంది ఉత్తీర్ణులయ్యారు. 99 శాతం ఉత్తీర్ణతతో గురుకుల బాలికల పాఠశాల మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. గాడిపర్తివారిపాలెం జిల్లా పరిషత్ హైస్కూలు విద్యార్థులు 95 శాతం ఉత్తీర్ణతతో రెండో స్థానంలో నిలిచారు. పల్లామల్లి జెడ్పీ హైస్కూలు 91 శాతం, గిరిజన గురుకుల బాలుర పాఠశాల 82 శాతం, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల 73 శాతం, బండ్లమూడి జెడ్పీ హైస్కూలు 72 శాతం, నాయుడుపాలెం జెడ్పీ హైస్కూలు 71 శాతం, దేవరపాలెం జెడ్పీ హైస్కూలు 67 శాతం, చీమకుర్తి ప్రభుత్వ హైస్కూలు, ఆర్.ఎల్.పురం హైస్కూలు 59 శాతం ఉత్తీర్ణత సాధించాయి. గోనుగుంట జెడ్పీ హైస్కూలు 58 శాతంతో మండలంలో చివరి స్థానంలో నిలిచింది. చీమకుర్తి మండలంలోని మొత్తం 11 హైస్కూళ్లలో కలిపి 553 మంది పదో తరగతి పరీక్షలకు హాజరవగా, వారిలో 414 మంది ఉత్తీర్ణతతో సరాసరిన 75 శాతం ఉత్తీర్ణత సాధించారు.

మద్దిపాడు మండలంలో...

మద్దిపాడు: మండలంలో 516 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా, 395 మంది ఉత్తీర్ణత సాధించారు. నెల్లూరు నేతాజీ స్కూలుకు చెందిన మోరబోయిన అజయ్ కుమార్ 584 మార్కులు, పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని కే దీప్తి 582 మార్కులు, నేతాజీ స్కూల్‌కు చెందిన నైనాల చంద్రకాంత్ 581 మార్కులు సాధించారు.

నాగులుప్పలపాడు మండలంలో...

నాగులుప్పలపాడు: మండలంలోని పలువురు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులు సాధించినట్లు ఎంఈవో రవి తెలిపారు. అమ్మనబ్రోలు ఏపీ రెసిడెన్షియల్ పాఠశాలలో మొత్తం 76 మంది బాలికలు పరీక్షలు రాయగా, నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. వీరిలో శెట్టి స్రవంతి 586, బొర్రా మైత్రి, గాజుల శ్రావణి 584, తల్లా అనురాధ, పంతంగి శిరీష, షేక్ చార్మిన్ 582 మార్కులు సాధించారు.

కొత్తపట్నం మండలంలో 87.32 శాతం ఉత్తీర్ణత...

కొత్తపట్నం: మండలంలో పదో తరగతి విద్యార్థులు 87.32 శాతం ఉత్తీర్ణులైనట్లు ఎంఈఓ పద్మావతి తెలిపారు. ఈతముక్కల హైస్కూల్ విద్యార్థిని ఏ గీతిక 591 మార్కులు సాధించింది. మండలంలోని హైస్కూళ్లలో 576 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, 503 మంది ఉత్తీర్ణత సాధించారు. కొత్తపట్నం హైస్కూల్లో 246 మందికిగానూ 209 మంది (85 శాతం), ఈతముక్కలలో 145 మందికిగాను 128 మంది (88 శాతం), అల్లూరులో 50 మందికిగానూ 45 మంది (90 శాతం), గమళ్లపాలెంలో 53 మందికిగానూ 45 మంది (85 శాతం), ఆలూరులో 17 మందికిగానూ 16 మంది (95 శాతం), మోటుమాలలో 28 మందికిగానూ 24 మంది (86 శాతం), కస్తురిబా గాంధీలో 38 మందికిగానూ 37 మంది (98 శాతం) ఉత్తీర్ణత సాధించారు.

కొత్తపట్నంలో 246 మందికిగానూ 142 మంది ఫస్ట్‌క్లాస్‌లో, 54 మంది సెకండ్ క్లాస్‌లో, 13 మంది థర్డ్ క్లాస్‌లో ఉత్తీర్ణులయ్యారు. ప్రతిభ చూపిన వారిని ఈతముక్కల హెచ్ఎం చెంచు పున్నయ్య, కొత్తపట్నం హెచ్ఎం ఎం.శ్రీదేవి, అల్లూరు హెచ్ఎం సుబ్బారావు, గమళ్లపాలెం హెచ్ఎం శ్రీనివాసరావు, ఆలూరు హెచ్ఎం కోటమ్మ, మోటుమాల హెచ్ఎం జోసఫ్, కేజీబీవీ ప్రిన్సిపాల్ అరుణ అభినందించారు.


సంతనూతలపాడు : వి. భార్గవ తేజ (585)


సంతనూతలపాడు : టి.అనిల్ కుమార్ (586)


సంతనూతలపాడు : కే బ్రహ్మ చరణ్ (586)


సంతనూతలపాడు : ఏ బ్రహ్మారెడ్డి (583)


సంతనూతలపాడు : ఇ పూర్ణవంశీ (582)


మద్దిపాడు : అజయ్ కుమార్ (584)


మద్దిపాడు : దీప్తి (583)


మద్దిపాడు : చంద్రకాంత్ (581)


నాగులుప్పలపాడు : శెట్టి స్రవంతి (586)


నాగులుప్పలపాడు : బొర్రా మైత్రి (584)

ఒంగోలులో ప్రైవేటు స్కూళ్ల ప్రభంజనం


విద్యార్థులను అభినందిస్తున్న గౌతమ్ మోడల్ స్కూల్ కరస్పాండెంట్ కొండయ్య


కేరళ స్కూల్లో విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ సెబి మైఖేల్


విద్యార్థులను అభినందిస్తున్న ఆంధ్ర హైస్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసరావు

ఒంగోలు సిటీ: నగరంలోని పలు ప్రైవేట్ స్కూళ్ల విద్యార్థులు పది పరీక్ష ఫలితాలలో సత్తా చాటారు. స్థానిక సత్యన్నారాయణపురంలోని ఆంధ్ర హైస్కూల్ విద్యార్థులు పి.వి.హర్షిణి 597 మార్కులు, ఎస్కే సుహన 590, ఆలియా యాస్మిన్ 589, ఎస్.భార్గవ్‌రెడ్డి 587, వై.రోహిత్‌కుమార్ 587, సీహెచ్ అస్మిత 584, జె.శ్రీను 580 మార్కులు సాధించగా, కరస్పాండెంట్ బి.శ్రీనివాసరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి, ఉపాధ్యాయులు అభినందించారు. అదేవిధంగా గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు బి.వేద కౌశల్‌రెడ్డికి 594, ఆర్.చైతన్య సిద్ధార్థ 590, టి.వెంకట నాగసాయి చరణ్ 590 మార్కులు సాధించగా, కరస్పాండెంట్ ఎం.కొండయ్య, ప్రిన్సిపాల్ ఎం.పద్మజ, డీన్లు పి.రామారావు, వినుఅలెక్స్ అభినందనలు తెలిపారు. నిర్మల హైస్కూల్ విద్యార్థులు జస్విత 593 మార్కులు, బి.హర్షిణి 592, పి.మేఘన మనస్విని 590, కౌసర్‌జాహ, కె.భానుతేజ 590 మార్కులు సాధించారు. వారిని డైరెక్టర్ నల్లూరి సురేంద్ర, ప్రిన్సిపాల్ ఎస్.విక్టర్‌పాల్, ఉపాధ్యాయులు అభినందించారు. ఒంగోలు కేరళ స్కూల్లో కె.లక్ష్మీహరిత 592, పొత్తూరి చిన్మయలక్ష్మి 691, వి.వెంకటరుచిత 585, ఆల్విన్ బిజోయ్, ఎం.నాగ వినోద్ 583, నవ్యనక్షత్ర 582 మార్కులు సాధించగా, పాఠశాల కరస్పాండెంట్ సెబి మైఖేల్ అభినందించారు. విక్రమ్ హైస్కూల్లో జి.కృష్ణహర్షిత 596, కె.హిరణ్య 591, సోహదిల్‌కష్ 579 మార్కులతో కరస్పాండెంట్ ఎం.చిరంజీవి, డైరెక్టర్ జి.నరేంద్రబాబు, ఉపాధ్యాయుల అభినందనలు అందుకున్నారు.

నారాయణ పబ్లిక్ స్కూల్‌లో గుజ్జుల మధులత 588 మార్కులు సాధించగా, కరస్పాండెంట్ కొల్లా సౌజన్య, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. శ్రీ సూర్య విద్యార్థులు దీక్షిత 593, ఏకాంతిక సిరి 591, హృదయలత 586, అఖిల 583, ఏలియాజరు, నిమిషి 582 సాధించి కరస్పాండెంట్ ఆర్.వెంకటరామిరెడ్డి, ప్రిన్సిపాల్ బి.ఎస్సార్ శాస్త్రి, మాధవి, ఉపాధ్యాయులతో అభినందనలు అందుకున్నారు.


విక్రమ్ హైస్కూల్లో విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ ఎం.చిరంజీవి


శ్రీ సూర్య స్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి


నిర్మల హైస్కూల్లో విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టరు నల్లూరి సురేంద్ర

నేడు నాగులుప్పలపాడు మండల సర్వసభ్య సమావేశం

నాగులుప్పలపాడు: మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని గురువారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మహాలక్ష్మి తెలిపారు. మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలు బౌద్ధం లోనివే

ఒంగోలు వన్‌టౌన్: భారత రాజ్యాంగ మౌలిక సూత్రాలు బౌద్ధం లోనివేనని డాక్టర్ సీహెచ్ సుధాకర్‌బాబు అన్నారు. బౌద్ధ ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ధర్మ ప్రచార యాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. అశోకుని ధర్మ చక్రం, సత్యమేవ జయతే అనే నీతి సూత్రం దేశ పౌరులకు అందించి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, సోదర బావం వంటి మానవీయ హక్కులను దేశపౌరులకు అందించిన భారత రాజ్యాంగానికి బుద్ధుని బోధనలే ప్రేరణ అనే విషయాన్ని స్వయంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలిపారన్నారు. స్థానిక అద్దంకి బస్టాండ్ నుంచి 60 అడుగుల రోడ్డులోని బుద్ధుడి విగ్రహం వరకూ యాత్ర సాగింది. కార్యక్రమంలో విశ్రాంత జేడీ కె.రాఘవరావు, ఓపీడీఆర్ రాష్ట్ర నాయకుడు సీహెచ్ సుధాకరరావు, ఉపాసక హరిప్రసాదు, బీసీ సంఘ నాయకులు జి.మస్తాన్‌రావు, ఎం.అంజిబాబు,ఆంజనేయులు,సత్యం,డాక్టర్లు విజయరాఘవరావు, వంశీకృష్ణ పాల్గొన్నారు.

పార్టీ పదవులు స్వీకరించిన వారికి బూచేపల్లి అభినందనలు


బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వెంకాయమ్మను సన్మానిస్తున్న వైఎస్సార్ సీపీ చీమకుర్తి మండల కమిటీల నాయకులు

చీమకుర్తి రూరల్: వైఎస్సార్ సీపీ మండల కమిటీలో పదవులకు ఎంపికైన వారిని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అభినందించారు. పార్టీ రైతు విభాగం మండలాధ్యక్షునిగా నల్లూరి రామచంద్రరావు, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా కత్తి రమణారెడ్డి, మండల జనరల్ సెక్రటరీగా పిన్నిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సుంకర శ్రీనివాసరావు, కొల్లూరి శివన్నారాయణ ఎంపికవగా, బుధవారం సాయంత్రం చీమకుర్తిలోని బూచేపల్లి నివాసంలో బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, బూచేపల్లి వెంకాయమ్మను మర్యాదపూరకంగా కలిశారు. శాలువాలు, పూలమాలలతో వారిని సత్కరించారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు దక్కుతాయని, గుర్తింపు ఉంటుందని బూచేపల్లి తెలిపారు. పదవులు పొందిన వారు పార్టీని బలోపేతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ వేమా శ్రీనివాసరావు, గంగిరెడ్డి ఓబులరెడ్డి, బాలాజీ, రాంబాబు, వెంకటరావు, బక్కా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పహల్గాంలో ఉగ్రదాడికి నిరసన


నిరసన వ్యక్తం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు దుంపా చెంచిరెడ్డి, తదితరులు

సంతనూతలపాడు: జమ్మూకాశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని నిరసిస్తూ బుధవారం సాయంత్రం వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల అధ్యక్షుడు దుంపా చెంచిరెడ్డి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పహల్గాంలో అమాయక ప్రజలు, టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని అమానుష చర్యగా పేర్కొన్నారు. దేశమంతా ఒక్కతాటిపై నిలిచి ఖండించాలన్నారు. ఉగ్రవాదుల దుశ్చర్యను పిరికిపంద చర్యగా అభివర్ణించారు. పహల్గాం ఘటనలో పలువురు మరణించడం అత్యంత బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. ఏపీకి చెందిన ఇద్దరు వ్యక్తులు మరణించడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. వారికి వైఎస్సార్ సీపీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ నాయకుడు పొలేటి రామారావు, బీసీ సెల్ మండల నాయకుడు గుంజి ఏడుకొండలు, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు పి.గగన్‌రెడ్డి, ప్రచార కమిటీ మండల చైర్మన్ తేళ్ల అనిల్, పాలడుగు శ్రీనివాస్, బుట్టి పేరేష్ తదితరులు పాల్గొన్నారు.